క్లుప్తంగా

ఆదిలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠోత్సవం ప్రారంభం

భావదేవరపల్లి(నాగాయలంక): గ్రామంలోని ఆదిలక్ష్మీదేవి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు శనివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు విగ్రహం యాగశాల ప్రవేశం, దీక్షాధారణ, అంకురారోపణ, కలశ స్థాపన పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం చతుర్వేద స్వస్తి, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

దరఖాస్తుల ఆహ్వానం

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లా ఆస్పత్రుల కో–ఆర్డినేటర్ పరిధిలో సెకండరీ హెల్త్ హాస్పటల్‌లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసేందుకు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పి.శ్రావణ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ –1, ఫిజియోథెరపిస్ట్–2, ఆడియో మెట్రీషియన్–3, కౌన్సిలర్–1, ప్లంబర్–1, జనరల్ డ్యూటీ అసిస్టెంట్ –8 పోస్టులకు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిపై సంవత్సర కాలం పనిచేసేందుకు దరఖాస్తులు చేస కోవాలన్నారు. krishna.nic.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.దరఖాస్తులను సెప్టెంబర్ 5వ తేదీలోగా మచిలీపట్నంలోని డీసీహెచ్‌ఎస్ కార్యాలయంలో సాయంత్రం 5 గంటల్లోగా అందజేయాలని చెప్పారు.

ట్యాబ్‌ల వినియోగంపై శిక్షణ

పెదన: బైజ్యూస్ ట్యాబ్‌ల వినియోగంపై శిక్షణ కార్యక్రమం ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలలోని నోడల్ పర్సన్లు, ఎంఐఎస్ కో–ఆర్డినేటర్, సీఆర్పీలకు శనివారం పెదన విద్యా శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఎంఈఓ –2 వైవీ హరనాథ్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో జిల్లా నోడల్ పర్సన్లుగా పి. శివాజీ, ఎండీ దావూద్ వ్యవహరించారు.

క్రీడా సామగ్రి పంపిణీ

గూడూరు: సర్వశిక్షా అభియాన్ ద్వారా మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వం క్రీడా సామగ్రి సమకూర్చింది. శనివారం గూడూరులోని ఎంఆర్సీ భవనంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని 7 జెడ్పీ ఉన్నత పాఠశాలల పీఈటీలకు కిట్లు అందజేశారు. ఒక్కో పాఠశాలకు 3 వాలీబాల్స్, 2 త్రోబాల్స్, 1 ఫుట్ బాల్, 4 స్కిప్పింగ్ రోప్స్, 4 చెస్ బోర్డులు, 4 టెన్నికాయిట్‌లు, 50 మీటర్ల టేపు వంటి సామగ్రితో కూడిన కిట్లను ఎంఈఓ అందజేశారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

మచిలీపట్నంటౌన్: బీసీలకు చెందిన ఇరువురు మహిళలకు మచిలీపట్నం నగర పాలక సంస్థ మేయర్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు శనివారం కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఈడేపల్లిలోని సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కుక్కల వీరవెంకట సత్యనారాయణ మాట్లాడుతూ నగర పాలక సంస్థ మేయర్ పదవి జనరల్ మహిళకు కేటాయించగా సీఎం జగన్, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) పెద్ద మనసుతో మత్స్యకార వర్గానికి చెందిన మోకా వెంకటేశ్వరమ్మకు ప్రథమ మహిళా మేయర్‌గా అవకాశం కల్పించారన్నారు. రెండో మేయర్‌గా గౌడ సామాజికవర్గానికి చెందిన చిటికిన వెంకటేశ్వరమ్మ కు అవకాశం కల్పిస్తున్నారన్నారు. ఈ నెల 4వ తేదీ సోమవారం 11 గంటలకు కౌన్సిల్ హాలులో జరిగే వెంకటేశ్వరమ్మ ప్రమాణస్వీకారానికి బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారి గ్రామోత్సవం

బంటుమిల్లి: గంగానమ్మ (నెల్లులమ్మ) మహా జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. ఉత్సవ కమిటీ పర్యవేక్షణలో గోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాలకు చెందిన కళాకారుల డప్పు నృత్యాలు, కేరళ వాయిద్యాలు, భేతాళ అలంకారాలు, గరగ నృత్యాలు ఆకట్టుకున్నాయి. డీజే సౌండ్ సిస్టంతో యువకులు పసుపు, కుంకుమ, గులాం చల్లుకుంటూ నృత్యాలు చేశారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెందుర్రు గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పట్టపు బుజ్జి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను మంత్రి ఆశీర్వదించి అభినందించారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

రూ.లక్ష విరాళం

కోడూరు: కోడూరులో పునః నిర్మాణమవుతున్న శివరామకృష్ణ క్షేత్రానికి కోడూరుకు చెందిన మెడికల్ వ్యాపారి అన్నం ప్రసన్నాంజనేయులు (దానారావు)– ఉషారాణి దంపతులు రూ.లక్షను విరాళంగా అందించారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నం వెంకటసుబ్బారావు, బూరగడ్డ హరినాథ్‌బాబు, జూపూడి సుభాచంద్రబోస్, తూనుగుంట్ల మహేష్ పాల్గొని దాతలను సన్మానించారు.

అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ

మచిలీపట్నంటౌన్: ఆజాద్‌రోడ్డులోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠా కార్యక్రమం శనివారం భక్తశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గంగానమ్మకు పూజలు

మచిలీపట్నంటౌన్: సర్వజన ఆస్పత్రి సమీపంలోని గంగానమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారి సంబరం రెండో రోజైన శనివారం ఘనంగా జరిగింది. అర్బన్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్ ఆలయ కమిటీ ప్రతినిధులు అమ్మవారికి అన్నం నైవేద్యంగా ఉంచి టెంకాయలు కొట్టి పూజలు చేశారు. డప్పు వాయిద్యాల నడుమ సంబరం కోలాహలంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.


కోడూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు


కోసూరువారిపాలెంలో నివాళులర్పిస్తున్న నాయకులు, రైతులు


మాట్లాంలో నివాళులర్పిస్తున్న నాయకులు

మదిమదిలో.. మహానేత వైఎస్సార్

- వాడవాడలా ఘనంగా వర్ధంతి కార్యక్రమాలు
- విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళి
- అన్నదానాలు, పండ్లు, చీరల పంపిణీ

పెదన: అపర భగీరథుడు, రైతుల పెన్నిధి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయులని, ఆయన అందించిన సేవల ద్వారా ప్రతి ఒక్కరి హృదయాల్లో కొలువై ఉన్నారని పలువురు వక్తలు అన్నారు. మహానేత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు శనివారం పెదన, అవనిగడ్డ, మచిలీపట్నం నియోజకవర్గాల్లో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని చెప్పారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

పెదన మండలంలో..

దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు శనివారం పెదన మండలంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తనయుడు వైఎస్సార్ సీపీ యువజన నాయకుడు జోగి రాజీవ్ ముఖ్యఅతిథిగా వేడుకల్లో పాల్గొన్నారు. గూడూరు రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మచిలీపట్నం రోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద ఉన్న వైఎస్సార్ భారీ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని 15వ వార్డు, 16వ వార్డులో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బంటుమిల్లి రోడ్డులోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమాన్ని జోగి రాజీవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగ కుమారితో కలిసి ప్రారంభించారు. జయలక్ష్మీ పీఏసీఎస్ చైర్మన్ వరుదు రామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నిరుపేద మహిళలకు, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం తోట మోడల్ సెంటర్లో వైఎస్సార్ విగ్రహంతో పాటు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ బండారు మల్లి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ కాజా, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పరిధిలోని పెనుమల్లి గ్రామంలో సర్పంచ్ గరికిపాటి వెంకట రామానాయుడు ఆధ్వర్యంలో సచివాలయం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళులర్పించారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

మెరకనపల్లిలో అన్నదానం..

మోపిదేవి: మోపిదేవి ప్రధాన సెంటర్‌లో వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కోసూరువారిపాలెం, ఉత్తరచిరువోలులంక, మెరకనపల్లి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మెరకనపల్లిలో అన్నదానం నిర్వహించారు. సర్పంచ్‌లు కోసూరు అనూష, గరికిపాటి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్‌బాబు, గ్రామ కన్వీనర్లు గరికిపాటి రేణుకయ్య, యర్రంశెట్టి రాము, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు రెడ్రౌతు వెంకట రమణ, తుటారం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ..

కృత్తివెన్ను: కృత్తివెన్ను సహకార సంఘం చైర్మన్ కూనసాని లక్ష్మోజీ ఆధ్వర్యంలో సిబ్బంది కృత్తివెన్ను పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పోడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నకుమారి, పార్టీ మండల కన్వీనర్ వెంకట్రాజు, మార్కెట్ యార్డులో ఏఎంసీ చైర్మన్ గంగాధర్, మాట్లాంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.



పెదన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న జోగి రాజీవ్, నాయకులు


కృత్తివెన్నులో రోగులకు పండ్ల పంపిణీ


చిట్టిపాలెంలో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు


కోడూరు ప్రధాన సెంటర్‌లో నివాళులర్పిస్తున్న నేతలు


పెదన బంటుమిల్లి రోడ్డు సెంటర్‌లో అన్నసమారాధన

బందరు మండలంలో..

కోనేరుసెంటర్: మండలంలోని 34 పంచాయతీల్లో ఆయా పంచాయతీల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్‌లు మహానేత వైఎస్సార్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అరిశేపల్లి పంచాయతీ పరిధి చిట్టిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి గ్రామ ఇన్‌చార్జి చండిక అజయ్ ఆధ్వర్యంలో, పెదపట్నంలో సర్పంచ్ గడిదేశి అనూష ఆధ్వర్యంలో నివాళులర్పించారు. గ్రామంలోని వృద్ధులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వృద్ధులకు మందులు అందజేశారు. తాళ్లపాలెంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కన్వీనర్ వాలిశెట్టి రవిశంకర్ ఆధ్వర్యంలో, ఎస్ఎన్ గొల్లపాలెంలో మాజీ సర్పంచ్ మట్టా మోహన నాంచారయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. చిన్నాపురంలో విత్తంశెట్టి వెంకూ, సుబ్రహ్మణ్యం తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుమ్మలచెరువులో గ్రామ ఇన్‌చార్జి లక్ష్మణ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తలారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సీతారామపురంలో జరిగిన కార్యక్రమంలో బెజవాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మేకవానిపాలెంలో మాజీ సర్పంచ్ మేకా శ్రీనివాసరావు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పోతిరెడ్డిపాలెంలో మాజీ సర్పంచ్ మేకా లవకుమార్, పోతేపల్లిలో మాజీ ఎంపీటీసీ పిప్పళ్ల నాగబాబు, మంగినపూడి, తపసిపూడి, గోకవరం, పెదపట్నం గ్రామాల్లో కూనపురెడ్డి వీరాస్వామి, చందన మస్తాన్, దావీదురెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు నివాళులర్పించారు.

రాజన్న సేవలు అజరామరం..

నాగాయలంక: మండల వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటాలు, విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక సాయిబాబా గుడి సెంటర్‌లో పార్టీ శ్రేణులు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ వైఎస్సార్ సేవలను కొనియాడారు. పలువురు నాయకులు, పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని తలగడదీవి, భావదేవరపల్లి, సొర్లగొంది, గణపేశ్వరం తదితర గ్రామాల్లో మహానేత వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

పేదల ఆరాధ్యదైవం వైఎస్సార్..

బంటుమిల్లి: పేద ప్రజల ఆరాధ్యదైవం దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని పలువురు అన్నారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సచివాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ వి. చినబాబు, వైస్ ఎంపీపీ ఓ. చిన్నారిబాబు, ఎంపీటీసీలు ఎండీ కమాల్‌బాషా, పి. వీరబాబు, ఆలీం, సర్పంచ్‌లు బి. రమేష్, పి. సతీష్, నాయకులు ఎస్. మహేష్, ఎం. నాగబాబు, కె. నాగేశ్వరరావు, జి. నాని, బి. నాగార్జున, జి. విజయరాజు, పి. పుష్ప పాల్గొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ కె. గంగాధర్, వైస్ చైర్మన్ పి. బాబూరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎం. రాజబాబు, కె. రాజేష్ తదితరులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కోడూరు మండలంలో..

కోడూరు: స్థానిక వంతెన సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి మండల పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాన సెంటర్‌లో మహానేత చిత్రపటం ఏర్పాటు చేసి, వర్ధంతిని నిర్వహించారు. మెరకగౌడపాలెం, వడ్డెర కాలనీ గ్రామాల్లోని మహానేత విగ్రహాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకట నారాయణరావు, కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు కటకం కుటుంబరావు, చిట్టిప్రోలు బ్రహ్మారావు, ఎంపీటీసీలు బడే గంగాధరరావు, తిమ్మన నాంచారయ్య, ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్నా ప్రసాద్ పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళి

గూడూరు: గూడూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పర్జం మహాలక్ష్మయ్యనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, కేడీసీసీబీ డైరెక్టర్ తలుపుల వెంకట కృష్ణారావు, ఏపీఎస్ఎఫ్‌సీ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, నాయకులు మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు, సాయి బాబా గుడిలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. తరకటూరు పంచాయతీ కార్యాలయంలో ఎంపీటీసీ జక్కా ధర్మారాయుడు, సర్పంచి చిన్నం వెంకటరమణమ్మల ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుమ్మలపాలెంలో నాయకులు కోడే చినవెంకటేశ్వరరావు, జడా రవికుమార్, పందుల రామారావుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కంకటావలో మాజీ సర్పంచులు బొర్రా దుర్గారావు, గోళ్ల రామాంజనేయులు, గోళ్ల శేషుకుమారి, శివాజీల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


గూడూరు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ


అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్న సింహాద్రి వికాస్ తదితరులు

అవనిగడ్డ: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ యువనేత సింహాద్రి వికాస్, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్ళి వంతెన సెంటర్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. వికాస్ మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తనయుడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. మరోసారి జగనన్నను ఆశీర్వదిస్తే ఇంతకంటే మంచి పథకాలు అమలు చేస్తారన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మద్ది చిన్నా, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


అవనిగడ్డ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న వికాస్, ఎంపీపీ, జెడ్పీటీసీ


పెదపట్నంలో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు


బంటుమిల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు


చల్లపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ కల్యాణి

చల్లపల్లి: స్థానిక ఎస్సీ కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కల్యాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు రాజులపాటి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత వైఎస్ రాజశేఖరరెడ్డి

మచిలీపట్నంటౌన్: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించి అన్ని వర్గాలను ఆదుకున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ ప్రదాతగా పేరొందారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నగరంలో శనివారం నిర్వహించారు. జిల్లా కోర్టు సెంటర్‌తో పాటు పలు కూడళ్ల వద్ద వైఎస్సార్ విగ్రహాలకు పేర్ని కిట్టు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జోనల్ ఇన్‌చార్జి షేక్ సలార్‌దాదా మాట్లాడుతూ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన మహోన్నత వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియడారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనంద బాబు, కార్పొరేటర్లు పరింకాయల విజయ్, రాసంశెట్టి వాణిశ్రీ, నాయకులు పాల్గొన్నారు. బైపాస్‌రోడ్డులో పంబలగూడెం వద్ద వైఎస్సార్ విగ్రహానికి కార్పొరేటర్ పల్లి శేఖర్, 50వ డివిజన్ ఇన్‌చార్జి మరీదు నాగరాజు, నాగపోతరావు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద కార్పొరేటర్లు మాచవరపు రాంప్రసాద్, గోపిశెట్టి సతీష్, ఐనం తాతారావు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ జవ్వాది రాంబాబు తదితరులు నివాళులర్పించారు. 16వ డివిజన్‌లో నాయకులు భోగిరెడ్డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన పింఛనుదారులు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఓగీస్‌పేటలోని కమ్యూనిటీ హాల్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి కార్పొరేటర్ కొలుసు విజయగంగ, మాజీ కౌన్సిలర్ కొలుసు హరిబాబు నివాళులర్పించారు. ఒకటో డివిజన్ వైఎస్సార్ పార్కులో, ఆనందపేట వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు కార్పొరేటర్ జోగి చిరంజీవి, మాజీ కౌన్సిలర్ బత్తిన వాసు, నాయకులు నివాళులర్పించారు. 11వ డివిజన్ భాస్కరపురంలో వైఎస్సార్ విగ్రహానికి జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడవల్లి నాగరాజు, 20వ డివిజన్ కార్పొరేటర్ తిరుమలశెట్టి ప్రసాద్ నివాళులర్పించారు.


బందరులో నివాళులర్పిస్తున్న పేర్ని కిట్టు, సలార్‌దాదా, నాయకులు

ఉచిత రక్త పరీక్షల శిబిరం..

వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ తంటిపూడి కవిత, వైఎస్సార్ సీపీ నాయకుడు బందెల థామస్ నోబుల్ ఆధ్వర్యంలో స్థానిక ఆశీర్వాద భవన్‌లో ఉచిత రక్తపరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని పేర్ని కిట్టు, సలార్‌దాదా ప్రారంభించారు. లిఖిత డయాగ్నస్టిక్ స్పెషాలిటీ ల్యాబ్ ఆధ్వర్యంలో షుగర్, బీపీ, ఫ్యాట్ పరీక్షలను ఉచితంగా చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పేర్ని కిట్టు, నాయకులు నివాళులర్పించారు.

పింఛన్ల పంపిణీలో బందరుకు తృతీయ స్థానం

మచిలీపట్నంటౌన్: సామాజిక పింఛన్ల పంపిణీలో మచిలీపట్నం నగర పాలక సంస్థ జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది. నగరంలో 18,669 పింఛన్లు ఉండగా శనివారం సాయంత్రానికి 17,723 పింఛన్లు అందజేసి 94.93 శాతం సాధించారు. నగరంలోని జిల్లా సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎస్.ఎన్.గొల్లపాలెంకు చెందిన మ ట్టా శాంతమ్మకు ఆ గ్రామ సచివాలయ వెల్ఫే ర్ అసిస్టెంట్ మహేష్ పింఛను సొమ్ము ను అందజేశాడు. వలంటీర్ కోన అనిత పాల్గొంది.

ఉత్తరారాధన

మచిలీపట్నంటౌన్: రాబర్ట్‌సన్ పేటలోని రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఉపాలయంగా ఉన్న మంత్రాలయ రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఉత్తరారాధన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారి రథోత్సవం జరిగింది. స్వామి వారికి మహా నైవేద్యం సమర్పించారు.